

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 సంచిక : 222 మంగళవారం 28 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల : 05

### ఇంధన రంగంలో పరిశోధనకు

# ప్రత్యేక ఎనర్జీ యూనివర్సిటీ



- ఈవీ వాహనాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- విద్యుత్ కొనుగోలు ఛార్జీలను యూనిట్‌కు రూ.4.60కు తగ్గించేలా ప్రణాళికలు
- రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యం
- విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష

**అమరావతి**

ప్రజా ప్రయోజనాల కోసమే సంస్కరణలు తెస్తున్నామని ఆ సంస్కరణల అమలు కోసం టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే అంశంపై నిరంతరం అధ్యయనం, జరుగుతూనే ఉండాలని స్పష్టం చేశారు. సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ శాఖ పై సీఎం చంద్రబాబు సమీక్షించారు. వేసవిలో విద్యుత్ సరఫరా, 2026--27 ఏడాదిలో పవర్ ప్రొక్యూర్మెంట్ ప్లాన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించారు. వేసవిలో - మిగతా3లో

## రైతులు, యువత, స్టార్టప్‌లకు చాలా మేలు

- భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో ఇదో గొప్ప రోజు
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో ఇరుదేశాల అభివృద్ధి మరింత వేగవంతం
- “భారత్-న్యూజిలాండ్ భాగస్వామ్యంలో ఈ రోజు ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుంది
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మన రెండు దేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది : ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

2





## బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

- పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- ఈనెల 29న రెండో విడతలో భాగంగా 142 స్థానాలకు పోలింగ్

2

## ఎంత ఎదిగినా మూలాలు మరవొద్దు



- ఏయూ భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లు సాధించాలి
- ఘనంగా ఏయూ వందేళ్ల ఉత్సవాలు
- ఏయూలో చదువుకుని ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్లారన్న ఉపరాష్ట్రపతి
- యువత కృషితోనే వికసిత్ భారత్ సాధ్యమని వెల్లడి


**అమరావతి**

ఏయూ భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లు సాధించాలని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. ఏయూలో చదువుకుని ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్లారని ఉపరాష్ట్రపతి వివరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ వందేళ్ల ప్రయాణంలో ఏయూ సమాజానికి ఎంతో సేవ చేసిందన్నారు. అనేకమంది ఏయూ విద్యార్థులు దేశ రాజకీయాల్లో రాణించారని గుర్తు చేశారు. సీవీ రామన్ ఇక్కణ్నుంచి వెళ్లి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త అయ్యారని - మిగతా3లో

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, మంత్రి అజారుద్దీన్ ప్రమాణస్వీకారం

- ప్రమాణస్వీకారం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ప్రమాణ స్వీకారానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు






## సాగర నగరం సరికొత్త అధ్యాయం

- విశాఖ ‘గూగుల్ డేటా సెంటర్’కు శంకుస్థాపన
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేతుల మీదుగా కార్యక్రమం
- ఈ ప్రాజెక్టుతో గ్లోబల్ మ్యాప్‌పై విశాఖకు ప్రత్యేక స్థానం


**విశాఖపట్నం**

విశాఖపట్నం ఆసియా సాంకేతిక భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక కీలక కేంద్రంగా వేగంగా రూపుదిద్దుకుంటోంది. గూగుల్ ఏర్పాటు చేస్తున్న భారీ ఏఐ డేటా సెంటర్‌తో ఈ “సాగర నగరం” ప్రపంచ పటంలో ఒక విశిష్ట స్థానాన్ని దక్కించుకోవడానికి సిద్ధంగా ఉంది. రూ.లక్షల కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టు దేశ సాంకేతిక రంగానికి ఒక సరికొత్త దిశను నిర్దేశించనుంది. రేపు, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేతుల మీదుగా జరగనున్న శంకుస్థాపన కార్యక్రమంతో విశాఖపట్నం ఒక ఏఐ - మిగతా3లో

### బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే

# కఠిన చర్యలు

- పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్న సీఎం
- సమస్య పరిష్కారానికి ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని వెల్లడి
- అంతేకాకుండా స్వయంగా కలెక్టర్లు, ఎస్పీల పర్యవేక్షణలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయిల్ సరఫరా జరిగేలా చూడాలని
- ప్రతి మూడు గంటలకు నివేదిక ఇవ్వాలని ఆదేశం



**అమరావతి**

పెట్రోల్, డీజిల్ విక్రయాల్లో బ్లాక్ మార్కెట్, కృత్రిమ కొరత సృష్టించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్?లో సీఎం సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రోజు సాయంత్రానికి మెజారిటీ ప్రాంతాల్లో సాధారణ స్థితి ఏర్పడుతుందని అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు వివరించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో పరిస్థితులపై ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించి ప్రతీ 3 గంటలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. మీడియా, సోషల్ మీడియాలో వస్తోన్న కథనాలు, క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా అధికారులు స్పందించాలని వివరించారు.


అంతేకాకుండా పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సివిల్ సప్లై ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులతోసీఎం సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రోజు సాయంత్రానికి మెజారిటీ ప్రాంతాల్లో సాధారణ స్థితి ఏర్పడుతుందని అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు వివరించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో పరిస్థితులపై ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించి ప్రతీ 3 గంటలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. మీడియా, సోషల్ మీడియాలో వస్తోన్న కథనాలు, క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా అధికారులు స్పందించాలని వివరించారు. - మిగతా3లో



## లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాల ఏర్పాటు

- అమిత్ షా పర్యటన వేళ ఆమోదం
- కొత్తగా నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్, జన్‌స్కర్, ద్రాస్ జిల్లాలు ఏర్పాటు
- లద్దాఖ్‌లో మొత్తం జిల్లాల సంఖ్య రెండు నుంచి ఏడుకు పెరుగుదల

2



## బీజేపీలోకి ఏడుగురు ఆప్ ఎంపీలు


- రాజ్యసభ ఛైర్మన్ పచ్చజెండా
- 113కి చేరిన కమలదళ బలం
- రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ కీలక నిర్ణయం
- బీజేపీలో ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి అనుమతి

2

# సాగర నగరం సరికొత్త అధ్యాయం

-మొదటిపేజీ తరువాయి

గేట్‌వే"గా సరికొత్త అధ్యాయాన్ని లిఖించనుంది. సాంకేతిక దిగ్గజం గూగుల్ విశాఖపట్నంలో 1,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఒక 'హైపర్‌స్కేల్ డేటా సెంటర్' నిర్మాణాన్ని చేపట్టనుంది. దీని కోసం సుమారు రూ.1,35,000 కోట్ల భారీ పెట్టుబడిని వెచ్చించనుంది. ఈ ప్రాజెక్టు తార్లువడ, ఆదివివరం, రాంబిల్లి ప్రాంతాలలో విస్తరించి ఉన్న విశాలమైన భూభాగంలో ఏర్పాటు కానుంది. సముద్ర గర్భ కేబుల్ అనుసంధానం సహాయంతో, అంతర్జాతీయ డేటా మార్పిడి ప్రక్రియ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా, కోల్డ్, ఏఐ సేవలు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయి. సాంకేతిక రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రత్యేక గుర్తింపును సాధించిపెట్టడంలో ఈ చొరవ కీలక పాత్ర పోషించనుంది. తన తీరప్రాంత భౌగోళిక అనుకూలతలను సద్వినియోగం చేసుకుంటూ విశాఖపట్నం ఒక అగ్రశ్రేణి "డేటా సిటీ"గా పరిణామం చెందుతోంది. ఈ అభివృద్ధి కేవలం మౌలిక సదుపాయాల పెంపుదలకు మాత్రమే పరిమితం కాదు. ఇది వివిధ పరిశ్రమల విస్తరణకు ఒక ఉత్ప్రేరకంగా కూడా పనిచేయనుంది.




### ఏఐ-ఆధారిత స్టార్టప్‌లు

అంతేకాకుండా ఈ ప్రాజెక్టు ఉపాధి రంగంలో గణనీయమైన మార్పులను తీసుకువచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉంది. స్థానిక యువతకు నైపుణ్య అభివృద్ధికి, అధిక వేతనాలు లభించే ఉద్యోగాల సాధనకు మార్గం సుగమం కానుంది. అనుబంధ పరిశ్రమల స్థాపన ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కానుంది. విద్యా సంస్థలు, పరిశోధనా కేంద్రాలు సరికొత్త దిశల్లో పయనించనున్నాయి.

ఏఐ-ఆధారిత స్టార్టప్‌లను సెమీకండక్టర్ కంపెనీలను ఆకర్షించే అవకాశం కూడా ఉంది. హరిత శక్తిని వినియోగించుకోవడం ద్వారా డేటా సెంటర్ కార్యకలాపాలలో సుస్థిరతను సాధించేందుకు ప్రస్తుతం ప్రణాళికలు రూపొందుతున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి సాంకేతిక నగరాల సరసన నిలవాలనే ఆశయంతో విశాఖపట్నం వేగంగా ముందడుగు వేస్తోంది. భవిష్యత్తులో ఈ ప్రాంతం దేశ ఆర్థిక వృద్ధికి ఒక కీలక చోదక శక్తిగా

# కొత్త లుక్ లో జగన్

**విజయవాడ :** వైఎస్సార్‌సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు బయలుదేరారు. తన కుటుంబ సభ్యులతో కలిసి యూరప్‌లోని పలు దేశాలను సందర్శించేందుకు ఆయనకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం అనుమతిని ఇచ్చింది. వాస్తవానికి ఈనెల 20వ తేదీ నుంచే పర్యటన ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఐదు రోజులు ఆలస్యంగా.. బెంగళూరు విమానాశ్రయం నుంచి విదేశాలకు ప్రయాణమ య్యారు. కోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ ప్రకారం మే 15వ తేదీ వరకు ఆయన యూరప్‌లో గడపనున్నారు.ఈ పర్యటనలో జగన్మోహన్ రెడ్డి డ్రెస్సింగ్ స్టైల్ అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా ఏపీలో రాజకీయ కార్యక్రమాల్లో ఉన్నప్పుడు వైట్ షర్ట్, ఖాకీ లేదా గోధుమ రంగు ప్యాంటు, సాధారణ చెప్పులతో అత్యంత నిరాడంబరంగా కనిపించే జగన్.. ఈసారి ట్రెండీ లుక్‌లో దర్శనమిచ్చారు. బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఆయన జీన్ షర్ట్, జీన్ ప్యాంట్, షూస్, ఖరీదైన వాచీ ధరించి కనిపించారు. ఎయిర్‌పోర్టులోని ప్రయాణికులు, అభిమానులు జగన్ సరికొత్త అవతారాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఆయనతో ఫోటోలు దిగేందుకు, వీడియోలు తీసేందుకు పోటీ పడ్డారు. ప్రస్తుతం ఈ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.జగన్ ఇలా కొత్త లుక్‌లో కనిపించటం ఇదే మొదటిసారి కాదని.. ఆయన విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ తన లుక్‌లో మార్పులు చూపిస్తుంటారని అభిమానులు చర్చించుకుంటున్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి కూడా విదేశీ పర్యటనలకు వెళ్లే సమయంలో సూట్, షూ ధరించి స్టైలిష్‌గా కనిపించేవారని.. జగన్ ఇప్పుడు తన తండ్రి బాటనే అనుసరిస్తున్నారని వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాయి. రాజకీయాల్లో ఎప్పుడూ సీరియస్‌గా కనిపించే తమ నాయకుడు.. ఇలా రిలాక్స్‌డ్ మూడ్‌లో కనిపించడం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మే 15 వరకు సాగే ఈ వ్యక్తిగత పర్యటనలో



ఆయన కుటుంబ సభ్యులతో సమయం గడపనున్నారు. పర్యటన ముగిసిన వెంటనే ఆయన తిరిగి తాడేపల్లిలోని తన నివాసానికి చేరుకుంటారు. ఆ తర్వాత మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నం కానున్నట్లు వైసీపీ శ్రేణులు వెల్లడిస్తున్నాయి.ఈసారి ఆయన పర్యటన కంటే, ఆయన వేసుకున్న బ్లూ డెనిమ్ డ్రెస్సుపై వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న హడావుడే ఇప్పుడు నెటిజన్లకు పెద్ద వినోదంగా మారింది. బెంగళూరు విమానాశ్రయంలో దిగిన ఆ ఫోటోలను పట్టుకుని, కూల్ లుక్ , స్టైలిష్ సీఎం అంటూ ఎలివేషన్లు ఇస్తున్నారు.వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ఎంత కష్టపడి ఆ లుక్‌ని కొత్తగా ప్రొజెక్ట్ చేద్దామని చూస్తున్నా.. షార్ప్ ఐ ఉన్న నెటిజన్లు మాత్రం అసలు గుట్టు కనిపెట్టేశారు. జగన్ రెడ్డి వేసుకున్న ఆ డెనిమ్ షర్ట్, ప్యాంటు కొత్తవేమీ కావు. సరిగ్గా గత ఏడాది లండన్ టూర్ వెళ్లినప్పుడు కూడా ఆయన ఇవే బట్టల్లో దర్శనమిచ్చారు. పాత ఫోటోలను తీసి పక్కన పెడితే, డ్రెస్సింగ్ స్టైల్ లో ఇసుమంతైనా మార్పు లేదని తేలిపోయింది. బహుశా ఆయనకు ఆ బ్రాండ్ మీద ఉన్న మక్కువో లేక సింప్లిసిటీ అనిపించుకోవాలనే తాపత్రయమో కానీ, కొత్తగా ఏదో జరిగిపోయిందని బిల్డప్ ఇవ్వడం మాత్రం అతిగా అనిపిస్తోంది.గతంలో సంక్షేమ పథకాలు, బటన్ నొక్కుడు గురించి గప్పాలు కొట్టుకునేవారు. ఇప్పుడు చెప్పడానికి అవేమీ లేకపోవడంతో, చివరకు తమ నాయకుడి ఇటాలియన్ బ్రాండ్ షూలు, పాత డెనిమ్ డ్రెస్సుల మీద కూడా విశ్లేషణలు చేయాల్సి వస్తోంది. మా నాయకుడు బ్లూ డ్రెస్సులో అదిరిపోయాడు అని పోస్టులు పెట్టడం చూస్తుంటే, వైసీపీ దగ్గర అసలు రాజకీయ అజెండా ఖాళీ అయిపోయిందని, అందుకే ఇలాంటి డ్రెస్సింగ్ ఎలివేషన్ల

# వాకింగ్ ట్యాక్స్ ఆరోపణలు నిజం కాదు..

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలో పార్కులలో నడకపై వాకింగ్ ట్యాక్స్ విధిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం దీనిపై క్లారిటీ ఇచ్చింది. విశాఖలో వాకింగ్ ట్యాక్స్ అనేది పూర్తిగా అవాస్తవమన్న ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం.. శివాజీ పార్కు, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నామమాత్రపు రుసుం వసూలు చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని.. కొంతమంది కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని క్లారిటీ ఇచ్చింది.ప్రస్తుత సోషల్ మీడియాలో యుగంలో నిత్యం ఎన్నో రకాల వార్తలు, వీడియోలు వైరల్ అవుతుంటాయి. అందులో కొన్ని వాస్తవాలు ఉంటే.. మరికొన్ని అబద్ధాలు, అసత్యాలు ఉంటుంటాయి. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో ఇటీవల వైరల్ అయ్యింది. విశాఖపట్నంలో నడిస్తే కూడా పన్ను కట్టాలని.. మున్సిపల్ స్టేడియాలు, పార్కులలో నడవాలంటే రూ.720 చెల్లించాలంటూ నెట్టింట కొన్ని వార్తలు వైరల్ అయ్యాయి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇండోర్ స్టేడియం సహా పార్కులలో యూజర్ ఛార్జీలు చెల్లించాలంటూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం క్లారిటీ ఇచ్చింది.విశాఖపట్నం పార్కుల్లో నడకపై వాకింగ్ ట్యాక్స్ విధిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జీవీఎంసీ స్పష్టం చేసినట్లు ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం వెల్లడించింది. ఈ అంశంపై కొంతమంది లేనిపోని



ఆరోపణలు చేస్తున్నారని తెలిపింది. ప్రజల ఆరోగ్యం కోసం జీవీఎంసీ గత రెండు సంవత్సరాల కాలంలో సుమారు రూ.35 కోట్లతో 45 పార్కులను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసినట్లు వెల్లడించింది. మరో రూ.30 కోట్లు ఖర్చు చేసి క్రీడా స్టేడియాలు, ఆట స్థలాలను ఆధునీకరించినట్లు తెలిపింది. విశాఖపట్నంలోని ఏ ఓపెన్ పార్కులోనూ ప్రస్తుతం వాకర్స్ నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదని క్లారిటీ ఇచ్చిందిఅయితే శివాజీ పార్కులో మాత్రం గత పాతికేళ్లుగా రూ.5 నామమాత్రపు రుసుం వసూలు చేస్తున్నారని.. మిగతా 180 పార్కులలో ఎలాంటి వాకింగ్ ఫీజు లేదని ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. రూ.18 కోట్ల వ్యయంతో స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని.. దీనిని జీవీఎంసీ స్వయంగా నిర్వహిస్తోందని పేర్కొంది. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో వాకర్స్ కోసం తాగునీటి సౌకర్యం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారని.. దీని నిర్వహణ ఖర్చుల కోసం రోజుకు రూ.2 చొప్పున.. నెలకు రూ 60 , ఏడాదికి రూ.720 నామమాత్రపు రుసుం వసూలు చేస్తున్నట్లు వెల్లడించింది. శివాజీ పార్కు, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాల్లో ఈ స్వల్ప రుసుం చెల్లిస్తూ పెద్ద సంఖ్యలో ఈ సౌకర్యాలను ఉపయోగించుకుంటున్నారని.. కానీ ఎవరి నుంచి కూడా అభ్యంతరాలు రాలేదని స్పష్టం చేసింది. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని.. వాకింగ్ ట్యాక్స్ అనే ప్రచారాన్ని నమ్మవద్దని

## ఇంధన రంగంలో పరిశోధనకు ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ

-మొదటిపేజీ తరువాయి

ప్రతి రోజూ 275 నుంచి 285 మిలియన్ యూనిట్ల డిమాండ్ ఉంటుందని అంచనా వేసినట్టు అధికారులు చెప్పారు. ఈ నెలలో ఇప్పటి వరకు 6397 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను వినియోగించు కున్నామని వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే సుమారు 14 శాతం మేర విద్యుత్ వినియోగం పెరిగిందని తెలిపారు. విద్యుత్ వినియోగం పెరగడానికి వేసవితో పాటు పారిశ్రామిక వినియోగం కూడా పెరిగిందని అధికారులు వివరించారు. వచ్చే ఆరు నెలల కాలానికి విద్యుత్ కొనుగోళ్ల ప్రణాళికలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. ఏప్రిల్ 2025లో విద్యుత్ కొనుగోలు ధర రూ. 5.20 ఉండగా.. మార్చి 2026 నాటికి రూ. 4.90కు తగ్గించామని అధికారులు చెప్పారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలవుతున్న తీరును అధికారులు ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విద్యుత్ కొనుగోళ్ల వ్యయం తగ్గాలి. ఈ ఏడాది చివరి నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 4.60కు తగ్గించాలి. ఈ దిశగా విద్యుత్ శాఖాధికారులు దష్టి సారించాలి. విద్యుత్ రంగంలో సహా ఏ రంగంలో నైనా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతోనే సంస్కరణలు అమలు చేస్తున్నాం. ప్రజలకు మేలు చేయాలంటే టెక్నాలజీ వినియోగం అత్యంత అవసరం. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ నిరంతరం గుర్తు చేసుకోవాలి. విద్యుత్ లో రీసెర్చ్ అండ్ అనాలసిస్ కు పెద్ద పీట వేయాలి. దీని కోసం ట్రారీ ?స కో, జెన్కో వంటి సంస్థలు తమకున్న సీఎస్సార్ నిధులు కేటాయించాలి. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు జరిపేలా చర్యలు తీసుకుంటాం. పంప్డ్ స్టోరేజీ విధానంలో విద్యుత్ ఉత్పత్తిపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. ఈ సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్, ట్రాన్సుకో, జెన్కో, వివిధ డిస్కంలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. సమస్య పరిష్కారానికి నిన్న రాత్రి నుంచి ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలపై సీఎం వివరణ కోరారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో సాధారణ పరిస్థితిని తెచ్చేందుకు అధికారులు, ఆయిల్ కంపెనీల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉదయం డిస్పాచ్ సెంటర్ల నుంచి వెళ్లిన ఆయిల్ ట్యాంకర్లు ఈ రోజు సాయంత్రం వరకూ రిటైల్ బంకులకు చేరుకుంటాయని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు తెలిపారు. అంతేకాకుండా స్వయంగా కలెక్టర్లు, ఎస్పీల పర్యవేక్షణలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయిల్ సరఫరా జరిగేలా చూడాలని సీఎం సూచించారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఆయిల్ డిస్పాచ్ సెంటర్లకు వెళ్లి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. ఆయిల్ డిపోల నుంచి రిటైల్ బంకులకు ఎటువంటి జాప్యం లేకుండా ఆయిల్ ట్యాంకర్లు చేరుకునే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆదేశించారు.

ఇంధన కొరత లేదు: రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని, అవసరమైన మేరకు బంకుల్లో డీజిల్, పెట్రోల్ ఉందని పెట్రో డీలర్స్ అసోషియేషన్ రాష్ట్ర అ?ధ్యక్షుడు రావి గోపాలకృష్ణ అన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వినియోగదారులు అవసరానికి మించి ఎక్కువగా కొనుగోలు చేయవద్దని సూచించారు. మట్నత్తం అన్నీ పెట్రోల్ బంకులకు ఆయిల్ సరఫరా అవుతుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గుంటూరులోని బంకులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు.

బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు : మరోవైపు రాష్ట్రంలోని పలుచోట్ల పెట్రోల్, డీజిల్ కొరత అధికమైంది. రెండు రోజుల క్రితం మొదలైన ఈ సమస్య ప్రస్తుతం మరింత తీవ్రమైంది. చాలా మంది అవసరానికి మించి ఎక్కువ కొనుగోలు చేయడంతో నిల్వల తగ్గిపోతున్నాయి. పలుచోట్ల పెద్ద ప్లాస్టిక్ డబ్బాలు, డ్రమ్ముల్లో డీజిల్ కొని తీసుకెళ్తున్నారు. దీంతో బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. స్టాక్ ఉన్నచోట జనం బారులు తీరుతున్నారు. వరి కోత యంత్రాలు, ఆక్వా సాగులో ఏరియేటర్లకు డీజిల్ కావాలంటూ రైతులు బంకుల వద్ద క్యూ కడుతున్నారు.

## ఎంత ఎదిగినా మూలాలు మరవొద్దు

-మొదటిపేజీ తరువాయి

ఉపరాష్ట్రపతి తెలిపారు. నాణ్యమైన విద్య అందించడంలో ఏయూకు మంచి పేరుందని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో ఏపీ అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందన్నారు. చంద్రబాబు పాలనలో ఏపీకి అనేక అవార్డులు వస్తున్నాయన్నారు. 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధ్యమేనని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆకాంక్షించారు. ఏపీకి అనేక పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని ఉపరాష్ట్రపతి అన్నారు. మనిషి తలచుకుంటే ఏదైనా సాధ్యమేనని వివరించారు. అంతర్గత ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధ్యమన్నారు. సమస్యలు వచ్చినప్పుడే మన ప్రతిభ, సామర్థ్యం చూపించాలని పిలుపునిచ్చారు. టైమ్ టేబుల్‌ను ప్రతి మనిషి జీవితాంతం పాటించాలన్నారు. యువత కృషితోనే వికసిత్ భారత్ సాధ్యమన్నారు.



ఏయూ విజయంలో కట్టమంచిది ప్రముఖ పాత్రని గవర్నర్ నజీర్ అన్నారు. అదే విధంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ ఏయూకు మరింత పేరు తెచ్చారని కొనియాడారు. ఏయూ విస్తరణకు సర్వేపల్లి ఎంతో కృషి చేశారన్నారు. ఏయూ అభివృద్ధిలో వీసీల పాత్ర ఎనలేనిదన్నారు. నజీర్ అనేకమంది వీసీలు పరిశోధనలకు ప్రాధాన్యం ఇచ్చారని ప్రశంసించారు. సీవీ రామన్ కూడా ఇక్కడ పరిశోధనలు చేశారన్నారు.

ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరిచిపోకండని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఏ పేరైనా పూర్తిగా పలకండి, సంక్షిప్తం చేయవద్దన్నారు. పాశ్చాత్య వ్యామోహంతో పిజ్జాలు, బర్గర్లు తినవద్దన్నారు. 65 దేశాలు తిరిగినా ఎక్కడా నా వేషం మార్చలేదని గుర్తు చేశారు. వెంకయ్యనాయుడు నా విజయానికి క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం, అంకితభావమే కారణాలన్నారు. ఇష్టమైన రంగంలో కష్టపడి పనిచేయండి గెలుపు మీదేనన్నారు. నా రాజకీయ జీవితానికి ఏయూనే పునాదని వెంకయ్యనాయుడు జ్ఞాపకం తెచ్చుకున్నారు. ఏయూ అభివృద్ధిలో కట్టమంచి, సర్వేపల్లి, వీఎస్‌కృష్ణది కీలక పాత్రన్నారు. ఏయూకి భూమి ఇచ్చిన దాతలకు ధన్యవాదాలని వెంకయ్యనాయుడు అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతను కోరిన వెంకయ్య, క్రమశిక్షణ, ఆరోగ్యంపై ఎక్కువ దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఇది నాకెంతో ప్రత్యేకమైన రోజని క్రికెటర్ సచిన్ అన్నారు. నా తండ్రి సాధారణమైన నేపథ్యం నుంచి వచ్చారని గుర్తు చేసుకున్నారు. దాంతో కేవలం రెండు గదుల ఇంట్లో సర్దుకునేవాళ్లమన్నారు. నా తండ్రికి విద్య అంటే ఎంతో ఇష్టమన్నారు. క్రీడాకారుడిగా నిలదొక్కుకున్నాక కారు కొనుక్కున్నానన్నారు. కష్టపడటం నా తండ్రి నుంచి నేర్చుకున్నానని తెలిపారు. పనిలో నిమగ్నమైతే క్రమంగా ఒత్తిడి అధిగమించవచ్చుని విద్యార్థులకు సూచించారు. నెట్స్‌లో ఎంతో సాధన చేయడం వల్లే క్రికెట్‌లో రాణించానన్నారు. ఒత్తిడిని అధిగమించి ముందుకెళ్లడం మామూలు విషయం కాదన్నారు. లక్ష్యం చేరుకునే క్రమంలో మనసులో అనేక అనుమానాలు వస్తాయన్నారు. బౌలర్ ఎలాంటి బాల్ వేస్తాడో మనం ఊహించలేమన్నారు. ఏ రంగంలోనైనా ఆత్మవిశ్వాసమే అసలైన ఆయుధమన్నారు. ఏయూ నుంచి వచ్చిన అనేకమంది భిన్నరంగాల్లో రాణించారన్నారు. ఏయూలో చదువుకున్న పలువురు భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని సచిన్ వివరించారు.

### వందేళ్లలో సమాజానికి ఎన్నో సేవలు

ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉందని ఒడిశా గవర్నర్ హరిబాబు అన్నారు. ఏయూ ఈ వందేళ్లలో సమాజానికి ఎన్నో సేవలు చేసిందని గవర్నర్ వివరించారు. చిత్తశుద్ధితో కష్టపడితేనే విజయతీరాలు చేరుకోగలమన్నారు. ఏయూ నుంచి వెళ్లినవారు దేశవిదేశాల్లో మంచిపేరు తెచ్చుకున్నారన్నారు. ఏయూలో చదువుకున్నవారు దేశానికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి అయ్యారన్నారు. బాలయోగి, ఎర్రన్నాయుడు, పళ్లంరాజు ఇక్కడే చదువుకున్నారని గుర్తు చేశారు. 50 మంది ఏయూ విద్యార్థులు ఇతర వర్సిటీలకు వీసీలు అయ్యారన్నారు. పలు సంస్థలతో ఒప్పందాలు, డిజిటల్ బోధన దిశగా ఏయూ అడుగులు వేస్తోందన్నారు. మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగాలని విద్యార్థులందరికీ సూచించారు.**వందేళ్లలో సమాజానికి ఎన్నో సేవలు**

ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉందని ఒడిశా గవర్నర్ హరిబాబు అన్నారు. ఏయూ ఈ వందేళ్లలో సమాజానికి ఎన్నో సేవలు చేసిందని గవర్నర్ వివరించారు. చిత్తశుద్ధితో కష్టపడితేనే విజయతీరాలు చేరుకోగలమన్నారు. ఏయూ నుంచి వెళ్లినవారు దేశవిదేశాల్లో మంచిపేరు తెచ్చుకున్నారన్నారు. ఏయూలో చదువుకున్నవారు దేశానికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి అయ్యారన్నారు. బాలయోగి, ఎర్రన్నాయుడు, పళ్లంరాజు ఇక్కడే చదువుకున్నారని గుర్తు చేశారు. 50 మంది ఏయూ విద్యార్థులు ఇతర వర్సిటీలకు వీసీలు అయ్యారన్నారు. పలు సంస్థలతో ఒప్పందాలు, డిజిటల్ బోధన దిశగా ఏయూ అడుగులు వేస్తోందన్నారు. మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగాలని విద్యార్థులందరికీ సూచించారు.దేశానికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి అయ్యారన్నారు. బాలయోగి, ఎర్రన్నాయుడు, పళ్లంరాజు ఇక్కడే చదువుకున్నారని గుర్తు చేశారు. 50 మంది ఏయూ విద్యార్థులు ఇతర వర్సిటీలకు వీసీలు అయ్యారన్నారు. పలు సంస్థలతో ఒప్పందాలు, డిజిటల్ బోధన దిశగా ఏయూ అడుగులు వేస్తోందన్నారు. మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగాలని విద్యార్థులందరికీ సూచించారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ శ్రీరాం

**- జవాన్ ఉత్తమ రాజు సేవా తత్పరుడు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 27

పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీనివాస థియేటర్ నివేదిత స్కూల్ ఎదురుగా సిఆర్పిఎఫ్ లో పనిచేస్తున్న ఉత్తమ రాజు సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ఉత్తమ రాజు ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ ఎస్సై మధుసూదన్ రెడ్డిలుహాజరయ్యారు. ముందుగా వారికి ఉత్తమ రాజు ఘన స్వాగతం పలికి దుశాల్వా గజమాలతో సత్కరించారు. అనంతరం అర్బన్ సీఐ శ్రీరామ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించి శ్రీరామ్ చేతులమీదుగా చల్లని పానకం ప్రతి ఒక్కరికి అందించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీరామ్ మాట్లాడుతూ పులివెందుల వాసి ఒక జవాన్ అయినటువంటి ఉత్తమ రాజు 30 సంవత్సరాలుగా విధి నిర్వహణలో ఉంటూ తన సొంత ఊరిలో సేవా కార్యక్రమం నిర్వహించాలన్న సంకల్పం అభినందించదగ్గ విషయమని, ఇలాంటి సేవాభావం ప్రతి ఒక్కరిలోనూ అలవర్చుకోవాలని ఉత్తమ రాజును ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఉత్తమ రాజు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో రక్షణగా ఉండడమే కాకుండా తన సొంత ఊరిలో ప్రజాసేవ అందించాలన్న ఆలోచనలో భాగంగా ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన ప్రతి ఒక్కరికి దాహార్తి చాలా ముఖ్యమైనదని, ప్రధాన రహదారి గుండా వెళుతున్న బాటసారులకు వాహనదారులకు దాహం తీర్చే కార్యక్రమం చేపట్టాలని ఈ కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని ఈ చలివేంద్ర కార్యక్రమం రెండు నెలలపాటు కంటిన్యూగా సొంత నిధులతో నిర్వహిస్తామని ఒకరోజు మజ్జిగ, ఒకరోజు పానకం,, ఒకరోజు చల్ల నీళ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల యూట్యూబ్ హరీ, మురళి చంద్రమోహన్ రెడ్డి చికెన్, హరి ,పఠాన్ , భాష, ఉత్తమ రాజు బంధుమిత్రులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అందుల ఆశ్రమంలో దివంగత వైయస్ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 27

దివంగత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ అభిషేక్ రెడ్డి 38 వ జయంతి సందర్భంగా సోమవారం పులివెందులలోనివీరనారాయణ అందుల అనాథ మహిళా ఆశ్రమంలో వైయస్ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్సీపి పులివెందుల నియోజకవర్గం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి యువనాయకులు మహేష్ రెడ్డి,రాజేష్,ప్రదీప్ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప,షమీవుల్లా ,చంద్రమౌళి,కనక,షాను,నాగరాజు యువ నాయకులు నంద,హరి,రఫీ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత వైయస్ అభిషేక్ రెడ్డి జన్మదిన వేల్పుల రాము దివ్యాంగులకు చేయూత.

**- వైయస్ కుటుంబ వినీలాకాశంలో వెలుగొందే ధృవతార అభిషేక్ రెడ్డి**

**- మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప.**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 27

ప్రజానాయకుడిగా, సౌమ్యుడిగా, సహృదయుడిగా, ముఖ్యంగా ప్రజానాడి తెలిసిన వైద్యుడిగా, యువసేవాతత్పరుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, నియోజకవర్గ ప్రజలందరి ఆదరాభిమానాలు చూరగొన్న అభిషేక్ రెడ్డి ఎంతో భవిష్యత్తు ఉన్న నాయకుడిగా ఎదుగుతున్న తరుణంలో, దురదృష్టవశాత్తు, ఆవిధి అయనను మననుండి దూరంచేసినప్పటికీ, ఆయన జ్ఞాపకాలు, మధుర స్మృతులు, ఆయన చేపట్టిన ప్రజాసేవాకార్యక్రమాలు మన హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, జననాయకునికి మరణం లేదని, పులివెందుల ప్రజాబాహుల్యంలో ఆయనపేరు చిరంజీవిగా చిరకాలం నిలిచిపోతుందని, వైఎస్ కుటుంబ వినీలాకాశంలో చిరకాలం వెలుగొందే ధ్రువతారగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని, అభిషేక్ 38వ జన్మదినం దివ్యాంగుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని, ఈసందర్భంగా ప్రజానేత వేల్పుల రాము దివ్యాంగులకు సహాయసహకారాలు అందించడం అభినందనీయమని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గోటూరు చిన్నప్ప పేర్కొన్నారు. దివంగత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత డా.వైయస్ అభిషేక్ రెడ్డి 38వ జయంతిని పురస్కరించుకుని వేల్పుల రాము ఆధ్వర్యంలో స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమంలో అభిషేక్ సతీమణి డాక్టర్ సౌఖ్యరెడ్డి, వారి కుమార్తెలు ఆకర్ష, అక్షర తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. అనంతరం వేల్పుల రాము సమకూర్చిన గృహోపకరణాలు, దివ్యాంగుల చేతివృత్తుల కేంద్రానికి ఆర్థిక సహాయం అభిషేక్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. తదనంతరం దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, టైలరింగ్ శిక్షకురాలు మల్లీశ్వరి, వైఎస్ఆర్సిపి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, డేరంగుల చంద్రమౌళి, షమీవుల్లా, కనక, శ్రీరాములు, సంపత్, నాగరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వరప్రసాద్‌కి అభినందన వెల్లువ

**- బీసీల సంక్షేమం కోసం - పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తా**

**- వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వరప్రసాద్**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 27: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన మాజీ మునిసిపల్ ఛైర్మన్ వల్లెపు వరప్రసాద్ కి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. సోమవారం నగరిగుట్ట రామాలయం వద్దమాజీ కౌన్సిలర్ సతుపటి వెంకటపతి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వరప్రసాద్ ను దుశ్శాలువ గజమాలతో ఘనంగా సత్కరించారు.?ఈ సందర్భంగా సాతుపాటి వెంకటపతిపార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి,బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.బీసీ సామాజిక వర్గ నాయకుడిగా వరప్రసాద్ నియామకం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని నాయకులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సతుపటి వెంకటపతి మరియు గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వల్లెపు వరప్రసాద్ గతంలో మునిసిపల్ ఛైర్మన్‌గా పట్టణ అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. వరప్రసాద్ పదవిలో ఉన్నా లేకున్నా నిరంతరం సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తుంటారని ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతను అప్పగించడం హర్షణీయం అని బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆయన నియామకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వెనుకబడిన వర్గాల గొంతుకగా నిలుస్తారని,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని నేతలు అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో కూడా పార్టీ వెంటే ఉండి,క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా మెలిగిన వరప్రసాద్ కి తగిన గుర్తింపు లభించిందని వారు పేర్కొన్నారు. అనంతరం వల్లెపు వరప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ,బీసీల సంక్షేమం కోసం మరియు పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ?గంగాధర్ రెడ్డి,మాజీ కో-ఆప్షన్ మెంబర్) ?దాసరి చంద్రమౌళి,?కావేటి చలపతి,సతుపటి శివ,?కావేటి గిరి, బలిజపల్లి చంద్రమోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,?మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వరప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గోమాతను 'జాతీయ తల్లిగా -భారతీయ జాతీయ వారసత్వ గౌరవ హోదా కల్పించాలి

**- గో సన్మాన్' కోసం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పణ**



సింహాద్రిపురం, కదిలించే వార్త ఏప్రిల్ 27:భారతీయ సంస్కృతిలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని,స్వదేశీ గోవులకు జాతీయ గౌరవం కల్పించడమే లక్ష్యంగా 'గో సన్మాన్ ఆహ్వాన్ అభియాన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఏప్రిల్ 26 'గో సన్మాన్ దివాస్' పురస్కరించుకొని సింహాద్రిపురం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,బిసి మోర్చా నాయకులు రామాంజనేయులు,యువ మోర్చా నాయకులు రాంప్రకాష్ తదితరులు మాట్లాడుతూ గోసంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా గోవధను పూర్తిగా నిషేధించాలని,గోమాతను 'జాతీయ తల్లి'గా గుర్తించి భారతీయ జాతీయ వారసత్వ గౌరవ హోదా కల్పించాలన్నారు. గోసేవ కోసం ప్రత్యేకంగా కేంద్ర మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి,గోసేవ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని,వ్యవసాయ రంగంలో గో ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించాలని,రైతులకు సరసమైన ధరలు కల్పించాలని కోరారు.?అహింసా మార్గంలో రాజ్యాంగబద్ధంగా తమ లక్ష్యాలను సాధించుకుంటామని,ప్రతి భారతీయుడు గో సంరక్షణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గో ప్రేమికులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం అన్నదానం



లింగాల కదిలించే వార్త ఏప్రిల్ 27

లింగాల మండలం ఇప్పట్ల వద్ద ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం నందు దివంగత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ అభిషేక రెడ్డి 38వ జయంతి సందర్భంగా సోమవారండాక్టర్ అభిషేక్ రెడ్డి సతీమణి డాక్టర్ సౌఖ్య రెడ్డి , వై. ఎస్ మదన్ మోహన్ రెడ్డి,వై. ఎస్. ఆర్ సి పి నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ,చంద్రమౌళి, కనక, సేమీవుల్లా ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.నగరిగుట్ట నిరాశ్రుల ఆశ్రమం నందు నాగరాజు, బాబు, ఆధ్వర్యంలో అనాధలకు అన్నదానం చేశారు.స్థానిక వీర నారాయణమ్మ అందుల ఆశ్రమం నందు రామలక్ష్మణ్ రెడ్డి, మహేష్ రెడ్డి, రాజేష్, ప్రదీప్ ఆధ్వర్యంలో అందులకు అన్నదానం ఏర్పాటు చేయడమైనది.పై కార్యక్రమాలలో బూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, కనక, స మీవుల్లా, నాగరాజు, సంపత్, శ్రీ రాములు, మోటా రాజా, గంగ రాజు, నట్టు శేఖర్, చందు, లక్ష్మి నారాయణ రెడ్డి, రఫీ, రామ్ లక్ష్మణ్, ప్రదీప్, రాజేష్,చాను, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్ కృతిమ కొరత సృష్టించితే కఠిన చర్యలు

**- ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించితే పంపు నిర్వాహకులపై కఠిన చర్యలు**

**- తహసిల్దార్ అనురాధ,**



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 27 సింహాద్రిపురంలోడీజల్, పెట్రోల్ కృతిమ కొరత సృష్టించితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ అనురాధ, ఎస్సై డాక్టర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం సింహాద్రిపురం మండలంలోని పెట్రోల్ పంపులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ నిలువలు ఉన్నాయని డీజిల్, పెట్రోల్ పంపు నిర్వాహకులు స్టాక్ రికార్డులను ఏర్పాటు చేసుకొని వాహనదారులకు తప్పనిసరిగా డీజిల్, పెట్రోల్ పట్టించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించితే పంపు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొంతమంది డీజిల్ బంకు నిర్వాహకులు రాత్రి సమయాలలో మాత్రమే పట్టుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలా కాకుండా స్టాక్ ఉన్నట్లయితే తప్పనిసరిగా వాహనాలకు పెట్రోల్, డీజిల్ పట్టాలన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామ గంగాధర్, వీఆర్వోలు పుష్పరాజ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవునికి విశేష పూజలు



పులివెందుల అర్బన్ ఏప్రిల్ 27

పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసినభాగవత సప్తహ పఠనం



లింగాల కదిలించే వార్త ఏప్రిల్ 27లింగాలమండలం కామసముద్రం గ్రామంలో శ్రీరామ ఆంజనేయ స్వామి ఆలయం లో సోమవారం భాగవత సప్తహ పఠనం విజయవంతంగా ముగిసింది. వాటిలో భాగంగా ఉదయం 11 గం నుంచి12 గం లకు మంత్ర పుష్పం జరిగింది. ఆలయం లో మహిళల చే కలశ ప్రదర్శనం భక్తి శ్రద్ధల నడమ సాగింది. అనంతరం భాగవత పండితులకు ఘన సత్కారంనిర్వాహకులు నిర్వ హించారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఏడు రోజులపాటుఅల్పా హారంమధ్యాహ్నంరాత్రి అన్నప్ర సాద వితరన చేసిన గ్రామస్థులు దాతలకుపులివెందుల భాగవత భక్తసమాజం పాలకవర్గం వారుధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లోభాగ వతసమాజం అధ్యక్షులుబి. చిన్న శివా రెడ్డి.ఉపాధ్యక్షులు ఎం పాపిరెడ్డి.కార్యదర్శి పిరంగనాథం. జయచంద్ర ారెడ్డినారాయణరెడ్డి గంగిరెడ్డి అర్చకులు రామసుబ్బారెడ్డి మీడీయఇంచార్జీ యాగంటిబాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి ఐరిస్ డెంటల్ కేర్

**- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి**



కడప ఏప్రిల్ 27 కదిలించే వార్త

కడప నగరం స్థానిక ఐటిఐ సర్కిల్ దగ్గర సాయిబాబా స్కూల్ సమీపాన ఐరిస్ డెంటల్ కేరు ను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పుత్త నరసింహారెడ్డి మాట్లాడుతూ నగర ప్రజలకు అత్యాధునిక పరికరాలతో ఐరిస్ డెంటల్ కేర్ను ప్రారంభించడం చాలా సంతోషకరమని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐరిస్ డెంటల్ కేర్ డాక్టర్ ప్రశాంతిని అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ అత్యాధునిక వైద్య పరికరాలతో కడప నగరంలో ఐరిస్ డెంటల్ కేర్ ను ప్రారంభించడం చాలా గర్వంగా ఉందని డెంటల్ సంబంధించిన ప్రతి విభాగంలో ఆధునికరమైన పరికరాలతో వైద్య సదుపాయాలు ఉంటాయని డాక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయాలి

### - పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి






**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 27**అమరావతి నుండి బెంగళూరు వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల గురించి బీటెక్ రవిపులివెందుల ప్రజల సౌకర్యార్థం స్థానికంగానే పులివెందుల మెడికల్ కాలేజీ వద్ద ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రీన్ ఫీల్డ్ హైవే చుట్టూ బారికేడ్లు ఉండటం వల్ల ప్రయాణికులు ఎక్కడ పడితే అక్కడ ఎక్కడానికి లేదా దిగడానికి వీలుండదని, కేవలం టోల్ గేట్ల వద్ద మాత్రమే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.పులివెందుల మెడికల్ కాలేజీ సమీపంలో ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేస్తే కడప, కదిరి వెళ్లే వారికిమరియుపులివెందుల వాసులకు ఎంతోప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.ఈ ప్రాంతంలో ఎగ్జిట్ పాయింట్‌తో పాటు రెస్ట్ ఏరియా, పెట్రోల్ బంక్ మరియు రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని, ఈ విషయమై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కూడా విన్నవిస్తామని ఆయనపేర్కొన్నారు.హైవే నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతుల సమస్యలపై స్పందిస్తూ, సుబ్బారెడ్డి అనే రైతులిదాదాపు 12 ఎకరాల భూమిని కోల్పోయారని, ప్రభుత్వం ఇచ్చే పరిహారం ప్రస్తుత మార్కెట్ ధరతో పోలిస్తే చాలా తక్కువగా ఉందని రవి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. వంతెనల ఎత్తు తక్కువగా ఉండటం వల్ల హిటాచీ వంటి పెద్ద యంత్రాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందన్న ఫిర్యాదులను అధికారులతో చర్చిస్తామన్నారు.అలాగే, తుమ్మలపల్లిలోని చర్చి మరియు మల్లెల లోని మసీదు వంటి మతపరమైన కట్టడాలకు ఎటువంటి నష్టం కలగకుండా అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.శ్రీకృష్ణ దేవాలయ భూముల ఆక్రమణపై వస్తున్న వార్తల గురించి మాట్లాడుతూ, ఆ ప్రచారంలో వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం 2 కోట్ల రూపాయలు కేటాయించారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా నిధులు ఇచ్చిందని వివరించారు.ఆలయ నిర్వహణకు అయ్యే ఖర్చుల కోసం ఆదాయ వనరుగా ధ్యాన మందిరాన్ని నిర్మిస్తున్నామని,భవిష్యత్తులో ఆలయానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే ఈ ప్రయత్నం చేస్తున్నామని ఆయన వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మార్కెట్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ ప్రజలు పాల్గొన్నారు.

# ఆహార సాంకేతిక కళాశాలలో రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి

**పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 27**

పులివెందుల లోని ఆహార సాంకేతిక కళాశాలలో రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి కార్యక్రమం" సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు' చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ, రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో (1783–1817) ముఖ్యంగా కృష్ణా, గుంటూరు ప్రాంతాలలో అత్యంత ప్రసిద్ధి చెందిన జమీందారు అని అన్నారు. రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కృష్ణాతీరంలోని అమరావతిని రాజధానిగా చేసుకొని పరిపాలించారు. అమరావతిని రాజధానిని ఒక గొప్ప ఆధ్యాత్మిక సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆయన తెలుగు నాట తన పరిపాలన, సంస్కృతి, దేవాలయ నిర్మాణాలు, పునర్నిర్మాణాలు ద్వారా చిరస్థాయిగా నిలిచిపోయారు అని అన్నారు. రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు నాడు పరిపాలించిన అమరావతి రాజధానినే, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన రాష్ట్ర రాజధానిగా ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్



డాక్టర్. ఎమ్. మాధవ, అధ్యాపకులు డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా,ఎన్.వి.సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266వ జయంతి ఉత్సవాలు.

**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 27**

ప్రముఖ జమిందారు, స్వాతంత్ర సమరయోధుడు, పేదల పక్షపాతి రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266 వ జయంతి ఉత్సవాలు నేడు స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి .రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు కళాశాలలోని చరిత్ర మరియు తెలుగు శాఖ ఆధ్వర్యంలో వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఉత్సవాలు నిర్వహించారు. దీనికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన డాక్టర్ జ్ఞానేశ్వర్, ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ ఉన్నత శాఖ మాట్లాడుతూ జామిందార్ల లో ఉత్తముడు ప్రజల పక్షాన నిలిచిన మహా మనిషి, స్వాతంత్ర ఉద్యమానికి నాంది పలికిన వ్యక్తి వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు అని ఆయన తెలియజేశారు. చింతపల్లి కేంద్రంగా పాలించిన వాసిరెడ్డి వారసులు ఈయన కాలంలో రాజధాని ధాన్య కటకం అనగా నేటి అమరావతి రాజధాని కేంద్రంగా వెలసిల్లి రాజధాని ఆధునిక పద్ధతిలో నిర్మించిన గొప్ప వ్యక్తిని, వివిధ ప్రాంతాల్లో అనేక దేవాలయాలను ,కట్టడాలను, విద్యాలయాలను స్థాపించి అనేకమంది పండితులను పోషించిన మంచి వ్యక్తి అని ఆయన తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర మాట్లాడుతూ వాసిరెడ్డి లాంటి వారిని స్మరించుకోవడం మన యొక్క విధి అని, జమిందారుల వంశానికి చెందిన వాసిరెడ్డి పలు ధార్మిక కార్యక్రమాలు చేపట్టి. చరిత్ర శాఖాధ్యాపకులు డాక్టర్ బాలకొండ గంగాధర్ కీలక ఉపన్యాసం ఇస్తూ వాసిరెడ్డి వెంకటాద్రి



నాయుడు చరిత్రలో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాడని ఆయన పాలించిన ప్రాంతం నేడు రాజధానిగా ఎన్నిక కావడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కొండ సతీష్, లైబ్రరీ శాఖ అధిపతి డాక్టర్ పి మాధవరావు ,భౌతిక శాస్త్రం అధిపతి ఓబుల రెడ్డి ,గణిత శాస్త్ర అధిపతి డాక్టర్ సుధాకర్, డాక్టర్ రామకృష్ణ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,డాక్టర్ మల్లేశ్వరమ్మ ,కిరణ్మయి, షఫీ వుద్దీన్ ,ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్ ,రాజారెడ్డి , పిడీ రాచవీటి తేజేంద్ర మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మరియు కళాశాల సిబ్బంది వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.

# విద్యార్థి విజయానికి 7 విజయ సోపానాలు.

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 27**

పండంటి కాపురానికి 12 సూత్రాలు ఉన్నట్లే విద్యార్థి విజయానికి ఏడు విజయ సోపానాలు ఉన్నాయని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి వేంపల్లి లో శ్రీనివాస హై స్కూల్ 14 వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అన్ని సంపదల్లోకెల్లా విద్యాసంపద శ్రేష్టమైనది అన్నారు.అటువంటి శ్రేష్టమైన విద్యాధనాన్ని గత 14 సంవత్సరాలుగా వేంపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు శ్రీనివాస హై స్కూల్ యాజమాన్యం అందించడం హర్షనీయమన్నారు. క్రమశిక్షణతో, నైతిక విలువలతో కూడిన విద్యాసంపదను శ్రీనివాస హై స్కూల్ అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాస హై స్కూల్ ను ప్రోత్సహించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ పాఠశాల 25 సంవత్సరాల రజతోత్సవాన్ని,50 సంవత్సరాల స్వర్ణోత్సవాన్ని,60 సంవత్సరాల వజ్రోత్సవాన్ని 70 సంవత్సరాల ప్లాటినం ఉత్సవాన్ని శతాబ్ది ఉత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ప్రకృతి విద్యను నేర్చుకోవాలని సూచించారు. సూర్యుడు,చంద్రుడు, నక్షత్రాలు,ఆకాశం, భూమి, మన చుట్టూ ఉండే కుక్క,పిల్లి,మేక,ఆవు తదితర జంతుజాలాధులు, కోడి,కాకి తదితర పక్షులు, చీమలు ఇలా ప్రకృతిలో ప్రతి ఒక్కటి గురువుతో సమానమని, ప్రతి దాని నుంచి ఎంతో కొంత నేర్చుకోవచ్చునని వేసవి సెలవుల్లో అటువంటి విద్యను నేర్చుకోవాలని తులసి రెడ్డి విద్యార్థులకు సూచించారు. పండంటి కాపురానికి 12 సూత్రాలు ఉన్నట్లు విద్యార్థి విజయానికి ఏడు విజయ సోపానాలు ఉన్నాయని తులసి రెడ్డి అన్నారు అవి1. ఆత్మవిశ్వాసం.2 అవిశ్రాంత కృషి.3 ఏకాగ్రత.4 పవిత్ర



భావన.5 ఉత్సాహం.6 కాలం విలువ తెలుసుకోవడం.7. చొరవ. వార్షికోత్సవ కార్యక్రమంలో శ్రీనివాస హై స్కూల్ కరస్పాండెంట్ కేశవులు, డైరెక్టర్లు చంద్రబాబు, చంద్రశేఖర్,బాబు, కేశవులు సతీమణి లక్ష్మీకాంతమ్మ, కడప పవన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి, కరస్పాండెంట్ కృష్ణారెడ్డి, వేంపల్లి వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి,యాంకర్ మహేష్ రాజు, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,నామా వినయ్, పెద్ద సంఖ్యలో పాఠశాల సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,వేంపల్లి ప్రజలు పాల్గొన్నారు.

# ఘణంగా సుదర్శన చక్ర హోమము

**కడప ఏప్రిల్ 27 కదిలించే వార్త** శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ 333వ ఆరాధన గురుపూజ మహోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక మునిసిపల్ మైదానం శ్రీఅయ్యప్పస్వామి ఆలయ ప్రక్కనే వెలసిన శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరివీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఘణంగా మన్యు పాశుపత శ్రీ సుదర్శన చక్ర హోమము నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మర్రిపల్లె ధనుంజయ ఆచారి అధ్వర్యంలో ఉదయం10 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుల, మతాలకుఅతీతంగా భక్తులు హాజరై హోమము కార్యక్రమంలో పాల్గొ న్నారు. హోమము కార్యక్రమానికి ముం దుగా జరుగబోయేది ముందే తెలిపిన కాలజ్ఞాన కర్త వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి



హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో స్వామివారి భక్తులు సాయితరుణ్, సాయితేజ, ఇర్ఫాన్, మోహిత్, హరీష్, తోపాటుగా పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి

### - తహసిల్దార్ ను కలిసిన జనసేన నాయకులు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 27 వేంపల్లె మండల పరిధిలోని వివిధ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్.హరీష్ తహసిల్దారును కోరారు. సోమవారం స్థానిక తహసిల్దార్ పయ్యావుల మోహన్ కృష్ణ ని జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం డాక్టర్ హరీష్ మాట్లాడుతూ పట్టాదారు భూములు,డికెట్ భూములు, రైతుల పాసుపుస్తకాలు, డీజిలు, పెట్రోలు కొరత గురించి మాట్లాడీ తక్షణమే ఈ కొరత లేకుండా చేయాలని తహసిల్దార్ ను కోరారు. ఈ అంశాలపై తహసిల్దార్ సానుకూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోసల ఆంజనేయులు, సుధీర్ రెడ్డి, దేవా, పోతిరెడ్డి జయచంద్రా, అంజి తదితరులు పాల్గొన్నారు.

# వర్మ కు అస్సలు సమస్య ఏంటి ?

### - కూటమిని కూటమి పార్టీగానే ఉండనిద్దాం.

### - వర్మను సూటిగా ప్రశ్నిస్తున్న జనసేన నాయకులు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 27

జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్.హరీష్ నేతృత్వంలో వేంపల్లె నాయకులు గోసల ఆంజనేయులు మాట్లాడుతూ, పదేపదే పిఠాపురం వర్మ డిప్యూటీ సీఎం.పవన్ కళ్యాణ్ ను కించపరిచే విధంగా మాట్లాడడం సబబు కాదు. మరి ఆ విషయం టిడిపి అధిష్టానానికి తెలుసు. అధిష్టానానికి చెవులు ఉన్నాయి. రాష్ట్ర ఇంచార్జ్ అయిన పల్లాకి చెవులు ఉన్నాయి. మన ద్వారా లబ్ది పొందుతున్న వారికి చెవులు ఉన్నాయి . వర్మ విషయంలో చెవులు ఎందుకు మూసుకు పోతున్నాయి. అని టిడిపి అధిష్టానాన్నిఅడుగుతున్నాము.చంద్రబాబు నాయుడు అన్నా లోకేష్ అన్నా మాకు విపరీతమైన గౌరవం ఉంది. కానీ వర్మ లాంటి టిడిపి నాయకుల వల్ల కూటమి పార్టీ దెబ్బతింటుంది. అసలు వర్మకి ఏంటి సమస్య? చంద్రబాబు ఫోటోలేనా? కూటమి పార్టీలను చీల్చాలని ఉద్దేశమా, ఇంకేమైనా ఉందా అని సూటిగా ప్రశ్నిస్తున్నాము. దయచేసి ఒక్కసారి చంద్రబాబు,పవన్ కళ్యాణ్, లోకేష్ లను చూడండి. వాళ్లు ఎంత అన్యోన్యంగా ఉన్నారో మనము కూడా అలాగే ఉందాం.కూటమిలో చీలికలు ఏర్పరచకండి.ఎవరో ప్రతిపక్ష పార్టీల మాటలు విని బిజెపి, టిడిపి, జనసేన మిత్రపక్ష పార్టీలను చెడగొట్టకండి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధీర్ రెడ్డి, శ్యామ్, దేవా, పట్టెం ఉదయ్, ఇడుపులపాయ జయచంద్ర, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా పెట్రోల్,డీజిల్ కొరత.

### - రాష్ట్రంలో ప్రజాజీవనం స్తంభించిపోయింది.

### - చంద్రబాబు ప్రభుత్వం నిద్రపోతూ ఉంది.

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 27

పెట్రోలు,డీజల్ కొరతలేదని ఒకవైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు చెబుతున్నా మరొకవైపు ఎక్కడ చూసినా పెట్రోల్,డీజిల్ బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మొద్దు నిద్దర నిద్రపోతోంది అని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాజీవనం స్తంభించిపోయింది. ప్రయాణాలు నిలిచిపోయాయి. సరుకు రవాణా నిలిచి పోయింది. వ్యవసాయ రంగానికి కావలసిన డీజిల్ లభించడం లేదు. ఆయిల్ కంపెనీలు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కైనట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. పశ్చిమబెంగాల్లో రెండవ దశ ఎన్నికలు పూర్తయిన వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచేటట్లు కనిపిస్తోంది. అందుకోసమే కంపెనీలు పెట్రోల్ డీజిల్ సరఫరాలో కోత విధిస్తున్నట్లు దానికి పచ్చిమాసియా యుద్ధాన్ని సాకుగా చూపిస్తున్నట్లు అర్థమవుతుంది అని తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. స్వర్ణాంధ్ర దేవుడెరుగు,ముందు రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొడత లేకుండా చూడాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి సూచించారు..

# కడపలో పెట్రోల్--డీజిల్ సరఫరాలో పారదర్శకత అవసరం

### - బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి.

### - కూటమి ప్రభుత్వం వైఫల్యమే ప్రస్తుత దుస్థితికి కారణం..

### - కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య



కడప ఏప్రిల్ 27 కదిలించే వార్తకడప నగరంలో పెట్రోల్, డీజిల్ సరఫరా డిమాండ్‌కు అనుగుణంగా సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య అన్నారు. సోమవారం కడపలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రస్తుతం నగరంలో ఇంధన సరఫరా విషయంలో ఏర్పడిన సమస్యలు ప్రజల్లో ఆందోళన, భయాందోళనలకు దారితీస్తున్నాయని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సరఫరా జరగకపోవడం వల్ల కొందరు ఈ పరిస్థితిని దుర్వినియోగం చేసుకుని బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇంధన పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం, ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కోరారు.తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, ఎన్‌డీఏ ప్రభుత్వాల వైఫల్యమే ఈ పరిస్థితికి కారణమని ఆయన విమర్శించారు. ఇంధన సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని ప్రజల భయాందోళనలను తొలగించాలని బండి జకరయ్య విజ్ఞప్తి చేశారు.

## బ్రాహ్మణ సమ్మేళనం సక్సెస్ చేసినందులకు ధన్యవాదములు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 27

బ్రాహ్మణ చైతన్య వేదిక కడప జిల్లా అర్చక పౌరోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రాహ్మణ సమ్మేళనం విజయవంతం చేసినందులకు బ్రాహ్మణ సోదరులకు పాత్రికేయ మిత్రులకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పీవీయెస్ వి ప్రసాదరావు అర్చక సంఘం నాయకులు గోపాలకృష్ణ చంద్రమౌళి శర్మ లు ఒక ప్రకటన లో తెలిపారు. మండు టెండలో బ్రాహ్మణ సోదరులు సమావేశం కు రావడం గొప్ప విషయం అని కూటమి పట్ల వారి కున్న నమ్మకాన్ని నిలపెట్టుకుంటామని అన్నారు. సమావేశం లో పాల్గొని బ్రాహ్మణ లకు భరోసా ఇచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు హరిప్రసాద్ జనసేన రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జరిపే సమావేశం లకు ఇదే మద్దతు ఇవ్వాలని సమావేశం లో చర్చించిన అన్ని అంశాలను ప్రభుత్వం దృష్టి కి తీసుకొని పోయేలా కృషి చేస్తామని వారు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం..

**- అంకితభావంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయకేతనం ఎగురవేయాలి**

**- చక్రాయపేటలో క్యాడర్‌కు దిశానిర్దేశం చేసిన బీటెక్ రవి**



చక్రాయ పేట కదిలించే వార్త ఏప్రిల్ 27

చక్రాయపేట మండలం నాగులు గుట్టపల్లెలో ఈరోజు తెలుగుదేశం పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం ఉత్సాహంగా సాగింది. పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో రాబోయే సర్పంచ్, జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయకేతనం ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## పెట్రోల్ పై వైపిపివి ముసలికన్నీరు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి కదిలించే వార్త 27 ఏప్రిల్



తిరుపతిలో పెట్రోల్, డీజిల్ పై వైసీపీ నిరసన కేవలం రాజకీయ డ్రామా అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. వైసీపీ నాయకులు సోమవారం నగరంలోని పెట్రోల్ బంకుల వద్ద నిరసన పేరుతో హడావుడి చేయడం ఉనికిని కాపాడుకోవడానికే అని ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం పర్యవేక్షిస్తూ ఎక్కడ సమస్య తలెత్తకుండా చూస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ గోవింద రావు పెట్రోల్ బంక్ లను పరిశీలిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. యుద్ధం ముగింపు పై అనిశ్చితి కారణంగా ప్రజలు ముందస్తుగా పెట్రోల్, డీజిల్ తమ వాహనాలకు నింపుకోవాలన్న కోరిక వల్ల అక్కడక్కడ పెట్రోల్ బంక్ ల వద్ద ప్రజలు క్యూ లైన్లలో ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. వైసీపీ నాయకుల నాటకాన్ని ప్రజలు చీత్కరిస్తున్నారని ఆయన చెప్పారు.

## బహుజన చైతన్య వేదిక బృందానికి మా కృతజ్ఞతలు



కదిలించే వార్త పెనుగొండ ఏప్రిల్ 27 శ్రీ సత్య సాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, సోమందేపల్లి మండల కేంద్రంలోని సప్తగిరి కాలని నందు ఈ నెల 18 వ తేదీ పెయింటింగ్ వర్క్ చేస్తూ విద్యుత్ ప్రమాదానికి గురైయి బెంగళూరు హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న సిద్దలింగయ్య నిన్నటి దినం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవ్వడంతో,నేడు సోమందేపల్లి మండలం మంచేపల్లి గ్రామములో వారి ఇంటి వద్ద సిద్ధలింగయ్య ను పరామర్శించిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు, రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లపల్లి ఈశ్వర్,సోమందేపల్లి మండల బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు మల్లికార్జున(బుల్లెట్),ప్రధాన కార్యదర్శి పెయింటర్ రామాంజినేయులు,కార్యదర్శి పందిపర్తి మూర్తి,మంచేపల్లి గ్రామములోని యువకులు సునీల్, మల్లేష్,నాగేంద్ర, అనిల్,మైలరప్ప,చిరంజీవి,బాబు, రమేష్,భాస్కర్, జి.మైలారి మరియు గ్రామస్థులు జె.మల్లికార్జున, అంజినప్ప, యస్.మల్లికార్జున,చిన్న మల్లప్ప ,సుబ్బమ్మ, కే.గంగప్ప. ఏ.రామాంజి నేయులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భముగా గ్రామస్థులు మరియు" సిద్ధలింగయ్య" కుటుంబ సభ్యులు మాట్లాడుతూ"సిద్ధలింగయ్య"కు విద్యుత్ ప్రమాదం జరిగినప్పటి నుండి అన్ని రకాలు సహాయ సహకారాలు అందించి,మాకు 3.5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించడానికి కృషి చేసిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ కి మరియు బహుజన చైతన్య వేదిక బృందానికి కుటుంబం తరుపున మరియు గ్రామస్థుల తరుపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

**- ప్రజా దర్బార్లో**

**- పులివెందుల టిడిపి ఇంచార్జ్ బిటెక్ రవి**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 27

పులివెందుల టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల విన్నపాలను స్వయంగా స్వీకరించాను. ?గత ఐదేళ్ల కాలంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించి, వారికి మెరుగైన సేవలందించడమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రజల నుండి అందిన అర్జీలపై తక్షణమే స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపేందుకు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకమైన పాలనను అందిస్తామని మీకు భరోసా ఇస్తున్నాను. మీ కష్టసుఖాల్లో తోడుంటూ, పులివెందుల నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను.అని భరోసా ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సురభిలో నేటి నుంచి ఐదు రోజుల పాటు ఉచిత నాటక ప్రదర్శనలను

**- ప్రారంభించిన బీటెక్ రవి**





చక్రాయపేట కదిలించే వార్త ఏప్రిల్ 27

చక్రాయపేట మండలం సురభి గ్రామంలో నేటి నుండి ఐదు రోజుల పాటు నిర్వహించే ఉచిత నాటక ప్రదర్శనలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సురభి 141వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా, సుమారు 40 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తమ గ్రామంలో ఈ ప్రదర్శనలను నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమాన్ని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ప్రారంభించి, మన సంస్కృతిని చాటిచెప్పే కళాకారులను అభినందించారు. ఈ నెల 27 నుంచి మే 1వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో ఈ ప్రదర్శనలు కొనసాగుతాయి. ఇందులో భాగంగా ఈరోజు 'భక్త ప్రహ్లాద', 28న 'పాతాళభైరవి', 29న 'లవకుశ', 30న 'బాలనాగమ్మ' మరియు మే 1వ తేదీన 'మాయాబజార్' నాటకాలను ప్రదర్శించనున్నారు. ఈ చారిత్రక వేడుకలను విజయవంతం చేసేందుకు సురభి నాటక మండలి సభ్యులు, స్థానిక అధికారులు మరియు కూటమి నాయకులు ,కార్యకర్తలు విశేష కృషి చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగాశ్రీనివాస హైస్కూల్ 14 వ. వార్షికోత్సవ వేడుకలు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 27 స్థానిక శ్రీనివాస హైస్కూల్ లో 14 వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా ఆకాశాన్నంటే సంబరాలతో ఘనంగా జరిగాయి. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల కరెస్పాండెంటి పి.కేశవులు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన, సామాజిక విలువలతో కలిగిన విద్యను అందించడం శ్రీనివాస స్కూలు ప్రథమ లక్ష్యమన్నారు.ప్రతి తల్లి, తండ్రి తాము కన్న కలల ను సాకారం చేసుకోడానికి ఉత్తమ విద్యా బోధనను అందించే అత్యుత్తమ ఉపాధ్యాయ బృందాన్ని నియమించుకుంటుందన్నారు.ఇప్పటివరకు మండల స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు అనేక పోటీపరీక్షల్లో విజయాలు సాధించింది అన్నారు.సామాజిక అవసరాల దృష్ట్యా పరిగెడుతున్న పోటీ ప్రపంచం వైపు అంతే వేగంగా అడుగులు వేస్తున్నామన్నారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చైర్మన్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు .ప్రకృతినుండి మనం మనం నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు.మనిషి తనజీవితంలో పడే కష్ట,సుఖాలను ఎలా ఎదుర్కోవాలో గణిత శాస్త్రం పద్ధతిలో తెలియజేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాపట్ల ఎలాంటి శ్రద్ధ వహించాలో చక్కగా తెలియజేశారు. హెయిర్ స్టైల్ ఎలా ఉండాలో దిశా,నిర్దేశాన్ని చేశారు.చిన్నారుల తల్లి,దండ్రులు ఒకింత శ్రద్ధ వహించాలన్నారు. చక్కటి ఉపాధ్యాయ సమూహంచే చక్కటి విద్యను అందిస్తున్నారన్నారు.మరింత ముందుకెళ్లి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలన్నారు.పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ టీ. బాబు మాట్లాడుతూ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పిఎస్,కెమిస్ట్రీ,బయాలజీ మొదలగు విషయాలను వివరించారు. వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ మరియు కుసు జనరల్ సెక్రెటరీసి .ఎస్ రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ పాఠశాల నిర్వహణ కత్తిమీద సాములాంటిదన్నారు. శ్రీనివాస పాఠశాల చక్కటి విజయాలను అందుకుంటోందన్నారు.

## డాక్టర్ వై.ఎస్. అభిషేక్ రెడ్డి జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

**- అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 27: దివంగత డాక్టర్ వై.ఎస్.అభిషేక్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని సోమవారం పులివెందుల పట్టణంలో ఆయన కుటుంబ సభ్యులు మరియు వైఎస్సార్సీపీ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా స్థానిక సి.ఎస్.ఐ చర్చి నందు అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం అదే ప్రాంగణంలో సుమారు 500 మంది పాఠశాల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వృద్ధాశ్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చంద్రమౌళి,కనక,సమీవుల్లా ఆధ్వర్యంలో వృద్ధులకు భోజన వసతి కల్పించారు. నగరిగుట్టలోని నిరాశ్రయుల ఆశ్రమంలో నాగరాజు,బాబు ఆధ్వర్యంలో అనాథలకు అన్నదానం చేశారు.వీర నారాయణమ్మ అంధుల ఆశ్రమంలో రామలక్ష్మణ్ రెడ్డి, మహేష్ రెడ్డి,రాజేష్,ప్రదీప్ ఆధ్వర్యంలో అంధులకు ఆహార పంపిణీ జరిగింది.ఈ సేవా కార్యక్రమాల్లో డాక్టర్ అభిషేక్ రెడ్డి సతీమణి డాక్టర్ సౌఖ్య రెడ్డి,వై.ఎస్.మదన్ మోహన్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప,బూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి పాల్గొన్నారు.వీరితో పాటు కనక, సమీవుల్లా,నాగరాజు,సంపత్, శ్రీరాములు,మోటారాజా, గంగరాజు,నట్టు శేఖర్, చందు, లక్ష్మీనారాయణ రెడ్డి,రఫీ, రామ్ లక్ష్మణ్,ప్రదీప్,రాజేష్, చాను,మహేశ్వర్ రెడ్డి మరియు ఇతర నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డీజిల్, పెట్రోల్ ప్యానిక్ కొనుగోలు చేసి నిల్వ ఉంచుతున్నట్లు ఫేక్ ప్రచారాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు

**- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS**

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :

జిల్లాలో డీజిల్, పెట్రోల్ లను ప్యానిక్ కొనుగోలు చేసి నిల్వ ఉంచుతున్నట్లు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖూరా స్పష్టం చేశారు. దీనివల్ల ప్రజల్లో ఆందోళనలు, అలజడులు చెలరేగే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మకూడదన్నారు. జిల్లాలో ఎక్కడా ప్యానిక్ కొనుగోళ్లు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశామన్నారు. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారన్నారు. దీనివల్ల ప్రస్తుతం అవసరమున్న మేరకు డీజిల్ , పెట్రోల్ లు కొనుగోళ్లు కొనసాగుతున్నాయని... ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. సోషల్ మీడియాలో పుకార్లు వ్యాప్తి చేసే వారిపై కూడా ప్రత్యేక నిఘా కొనసాగుతోందని... ఐటి చట్టాలు మరియు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి, కేవలం అవసరమైన పరిమితిలోనే ఇంధనం కొనుగోలు చేయాలన్నారు. పుకార్లను నమ్మవద్దు, వాటిని షేర్ చేయవద్దని... అధికంగా ఇంధనం నిల్వ చేస్తున్నవారిని గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.




# కమల్ అమృత్ వాణి-114 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం వ్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥తాత్పర్యం.ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు.కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి.మాటలలో మాధుర్యం ఉండాలి .ప్రేమే బంధాలను బలపరుస్తుంది.కోపం దూరాన్ని పెంచు తుంది. సౌమ్యత జీవన సౌందర్యం.మాటలే సం బంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## దివంగత టిడిపి నాయకుడు రహంతుల్లా తనయుడు అరాఫత్ వివాహ వేడుక




అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :
మాజీ ఎంపీ సైపుల్లా మనవడు, దివంగత టిడిపి నాయకుడు రహంతుల్లా తనయుడు అరాఫత్ వివాహ వేడుక రిసెప్షన్ కార్యక్రమానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, జిల్లా టిడిపి నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్

## జిల్లా పోలీస్ కార్యాలయం PGRS కార్యక్రమంలో 150 పిటీషన్లు స్వీకరణ

**- పిటీషన్లకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS**

**- పిటీషనర్లు, వీరి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఇస్కాన్ సహకారంతో ఉచిత భోజన సదుపాయం**







అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :
అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ IPS ఈరోజు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (PGRS) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుండి వివిధ సమస్యలపై 150 అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా...ఈ కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు మరియు వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈసందర్భంగా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి మరియు ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నాక్యాంటీన్ నోడల్ అధికారులతోనూ మరియు సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్



అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :
ఈరోజు సాయంత్రం 6.30 గం. లకు నగర కమిషనర్ జస్వంత రావు నగరంలోని 3 అన్నాక్యాంటీన్లకు సంబంధించిన నోడల్ అధికారులతోనూ మరియు అన్నాక్యాంటీన్ సూపర్వైజర్లతోను సమీక్ష సమావేశం నిర్వహించారు.నగరంలోని అన్ని అన్నాక్యాంటీన్లు ×ఎ=వా కాల్స్ లో 90% శాతం పాజిటివ్ పర్సెప్షన్ను చేరుకోవడానికి అందరూ నోడల్ ఆఫీసర్లు మరియు అన్నాక్యాంటీన్ సూపర్వైజర్లు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతి అన్నాక్యాంటీన్ కచ్చితంగా సమయపాలనలు, ఆహార నాణ్యత మరియు పరిసరాలు పరిశుభ్రతను పాటిస్తూ అన్నాక్యాంటీన్ కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష సమావేశానికి నగరపాలక సంస్థ నోడల్ ఆఫీసర్లు డిఈ సుభాష్ చంద్రబోస్, ాాజు (×/ఎ) పురుషోత్తం మరియు అన్నాక్యాంటీన్ ఆపరేషనల్ మేనేజర్ ప్రభాకర్, డిస్ట్రిబ్యూషన్ ఇంచార్జ్ యోగేశ్వర రెడ్డి మరియు 3 అన్నా క్యాంటీన్ల సూపర్వైజర్లు హాజరు కావడం జరిగినది.

# కుట్రదారులకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

**- పార్టీ నేతల సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- క్లస్టర్, కో క్లస్టర్, యూనిట్, డివిజన్ ఇన్ ఛార్జిలతో సమావేశం**

**- జనం మధ్య ఉన్న వారికే టికెట్లు.. ప్రతి రోజు 2గంటలు కేటాయించాలి**

**- ఇక నుంచి డివిజన్లలో ఆకస్మిక పర్యటనలు చేస్తానన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**







అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :
నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తుంటే కొంతమంది ఓర్వలేక కుట్రలు పన్నుతున్నారని.. వీరికి సమాధానం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన పార్టీ నేతల సమావేశం నిర్వహించారు. క్లస్టర్, కో క్లస్టర్, యూనిట్, డివిజన్ ఇన్ ఛార్జిలతో ఈ సమావేశం జరిగింది. డివిజన్ల వారిగా పార్టీ పరిస్థితి గురించి చర్చించారు. చాలామంది నాయకులు పదవులు వచ్చిన తర్వాత పని చేయకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. ఈ పరిస్థితి గురించి తనకు ఎప్పటికప్పుడు సమాచారం ఉందన్నారు. తమకు పదవులు వచ్చాయి.. ఇళ్లలో కూర్చుంటామంటే కుదరదని.. ఇప్పటికే వైసీపీ పాలకవర్గం పదవీకాలం పూర్తైందని.. ప్రస్తుతం డివిజన్లో ప్రజా సమస్యల గురించి పట్టించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతిరోజు ప్రజల మధ్య ఉండాలని వారి సమస్యలు తెలుసుకుని సచివాలయ సిబ్బంది ద్వారా పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. డివిజన్, యూనిట్ ఇన్ ఛార్జిలు ప్రతిరోజు రెండు గంటల పాటు ప్రజల కోసం సమయాన్ని కేటాయించాలన్నారు. క్లస్టర్ ఇన్చార్జిలు దీనిపై పర్యవేక్షణ ఉండాలన్నారు. మరో మూడు నాలుగు నెలల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు రాబోతున్నాయని ఎవరైతే జనం మధ్య ఉంటారో వారికి అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇకనుంచి తాను కూడా ప్రతి డివిజన్ లో ఆకస్మికంగా పర్యటిస్తానన్నారు. దీనిపై పార్టీ నాయకులకు కూడా ముందస్తు సమాచారం ఉండదన్నారు. ఎక్కడైనా పార్టీ నాయకులు అందుబాటులో లేరన్న విషయం తెలిస్తే.. వారికి భవిష్యత్తులో ఎలాంటి ప్రాధాన్యత ఉండదన్నారు. ప్రస్తుతం నగరంలో ఉన్న 50 డివిజన్లు 62 కు పెరిగే అవకాశం ఉందని... ఇందులో సగం మహిళలకే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి మహిళా నేతలు కూడా జనం మధ్య ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి ఏవైనా తక్షణం చేపట్టాల్సిన పనులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రస్తుతం 40 నుంచి 50 కోట్ల రూపాయలు నిధులు కూడా అందుబాటులో ఉన్నాయని.. ప్రాధాన్యత వారిగా వాటిని కేటాయిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ బడులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేట్ వద్దు.. ప్రభుత్వ బడులే ముద్దు అని నినాదంతో ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. అలాగే సంక్షేమ కార్యక్రమాలు కూడా గతంలో ఎప్పుడు లేని విధంగా అందిస్తున్న వాటిపై ప్రచారం సరిగా లేదన్నారు. 10 కోట్ల రూపాయలు ప్రతినెల పింఛన్ ఇస్తున్నా.. ఆ స్థాయిలో ప్రచారం ఎక్కడా లేదన్నారు. తాను నియోజకవర్గంలో కోసం ఎంతో చేస్తున్నా... ఎవరో ఒకరు బురదజల్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారన్నారు. ప్రతిరోజు ఒక వివాదం తీసుకొస్తున్నారని.. దానిని సెట్ చేయడానికి సగం రోజు గడిచిపోతుందన్నారు. మిగిలిన సగం రోజులో అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల కోసం కేటాయిస్తుంటే... వాటికి కూడా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. రోడ్లు వేస్తుంటే కాంక్రీట్ వల్ల ప్రమాదం ఉందని అధికారులకు ఫిర్యాదు చేస్తారని.. అలాగే ఆర్డబ్ల్యూఎస్ కు వెళ్లి ఆర్టిఐ ద్వారా సమాచారం అడిగి బెదిరించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి వారందరికీ బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# హనీ ట్రాప్ కేసులో కీలక సూత్రధారి అయిన రుద్రంపేట మాజీ వైస్ సర్పంచ్ నరేంద్రరెడ్డితో కలిసి ఇద్దరు అరెస్టు...2 సెల్ ఫోన్లు స్వాధీనం...రిమాండ్ కు తరలింపు

**- రంగమ్మ ఏ చిన్ని, ఉమాదేవి, మల్లీశ్వరి గ్యాంగులతో క్రియాశీలక సంబంధాలు నెరిపినట్లు విచారణలో వెల్లడి**

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :

**నిందితుల వివరాలు :**

1) కనుముక్కల నరేంద్ర రెడ్డి, వయస్సు 45 సం., రుద్రంపేట పంచాయతీ, అనంతపురము రూరల్ మండలం.

ఇతను రుద్రంపేట మాజీ వైస్ సర్పంచ్... ఈ హనీ ట్రాప్ కేసులో నరేంద్రరెడ్డి క్రియాశీలకపాత్ర పోషించాడు. రంగమ్మ ఏ చిన్ని గ్యాంగ్‌కు మరియు ఉమాదేవి, మల్లీశ్వరి గ్యాంగులతో మంచి సంబంధాలు నెరిపాడు. హనీ ట్రాప్‌లో చిక్కుకున్న బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పంచాయతీలు చేయడం... బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, సెటిల్మెంట్లు చేయించడం వంటి కార్యకలాపాల్లో ఇతని పాత్ర ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అంతేకాకుండా... హనీ ట్రాప్ గ్యాంగ్ లకు సమస్యలు తలెత్తినప్పుడు కొందరు మీడియా వారితో సంప్రదింపులు జరిపి సెటిల్ చేయడంలో కూడా ఇతను కీలక పాత్ర పోషించినట్లు వెల్లడైంది.

**2) పొత్తూరు ఓం ప్రకాష్, వయస్సు 45 సం.,**

ఇతను హనీ ట్రాప్ కేసులో ప్రధాన నిందితురాలు రంగమ్మకు బంధువు. పైగా ఆమె స్కార్పియో వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తూ, ఈ హనీ ట్రాప్ కార్యకలాపాల్లో సోదరుడి పాత్ర పోషించి బాధితులను భయపెట్టాడు



**అరెస్ట్ ... రిమాండ్ :**

ఈ హనీ ట్రాప్ కేసు దర్యాప్తులో భాగంగా ఈరోజు సదరు నిందితులను అరెస్టు చేశామని... అనంతరం కోర్టు ముందు హాజరు పరచగా రిమాండ్ విధించడంతో జిల్లా జైలుకు తరలించినట్లు అనంతపురం రూరల్ డీఎస్పీ టి.శ్రీనివాసులు తెలిపారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై కొనసాగుతున్న తనిఖీలు

**- వ్యాపారులకు జరిమానా విధించిన అధికారులు**





అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :
కమీషనర్ శ్రీజస్వంత రావు ఆదేశాలను అనుసరించి, నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించేందుకు అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి మరియు ప్రజల ఆరోగ్యానికి హానికరమని దృష్టిలో ఉంచుకుని, నగరంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మరియు శానిటేషన్ సెక్రటరీలను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి నగరంలోని 4వ సర్కిల్ పరిధిలో వేణుగోపాల్ నగర్ ,బస్ స్టాండ్ ఏరియాలో వ్యాపార దుకాణాలు, వ్యాపార సంస్థలు, హోటళ్లు మరియు స్ట్రీట్ వెండర్లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు నిర్వహించడం జరిగింది.తనిఖీల సందర్భంగా సుమారు 9 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యాపారులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రూ. 8,500/-జరిమానా విధించడం జరిగింది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించి వాటిని మురికి కాలువలలో వేయడం వల్ల కాలువలు మూసుకుపోయి, పారిశుద్ధ్య పనులు నిర్వహించడంలో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనివల్ల నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రతికూల ప్రభావం పడుతోంది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు, మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. అందువల్ల ప్రజలు, వ్యాపారులు మరియు స్ట్రీట్ వెండర్లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని కమీషనర్ సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ చర్యలకు నగర ప్రజలందరూ సహకరించి, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన నగర నిర్మాణానికి తోడ్పడాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు విజయ్ కుమార్ శానిటేషన్ సెక్రటరీలు సాయినాథ్, హరి,వెంకటయ్య,శ్రీదేవి వసుంధర, ప్రదీప్, ఇస్మాయిల్, భాస్కర్ మేస్త్రీలు నాగేంద్ర,మురళి, రవీంద్ర పాల్గొన్నారు.







# ప్రజాదర్బార్ కార్యక్రమంలో హృదయాన్ని హత్తుకునే



ఉరవకొండ మండలం, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :- ఈరోజు ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో హృదయాన్ని హత్తుకునే ఆత్మీయ ఘటన చోటుచేసుకుంది. ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఉరవకొండ నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజల కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రజలతో కలిసి కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేశారు.- రాష్ట్రానికి ఆర్థిక మంత్రిగా ఉన్నప్పటికీ, అత్యంత సామాన్యుడిలా



నేలపై కూర్చొని ప్రజలతో అన్నం పంచుకోవడం మంత్రి పయ్యావుల కేశవ్ నిరాడంబరత, సరళ జీవన విధానానికి నిదర్శనమని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలి...

## - టెక్స్టైల్ అభివృద్ధికి సత్వర చర్యలు చేపట్టాలి..

## - జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్





**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :**

లక్ష్యాలను పూర్తి చేసే క్రమంలో సంబంధిత శాఖల పరిధిలో కేటాయించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని అలాగే జిల్లాలో టెక్స్టైల్ అభివృద్ధికి సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి నిసారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమల శాఖ చేనేత జౌళి, పి జి ఆర్ ఎస్, సెన్సెస్ ఎన్ఆర్ఈజీఏ, న్యూటేషన్, హౌసింగ్ ఏపీఎంఐపీ డి ఆర్ డి ఎ మెప్మా పీఎం సూర్యఘర్ తదితర అంశాలపై ఆయా శాఖలు చెందిన అధికారులతో వేరువేరుగా వీడియో కాన్ఫరెన్స్ మరియు ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా జనగణన 2027 ప్రక్రియ ప్రారంభమైనందున మెప్మా, డి ఆర్ డి ఏ, డ్వామా, మున్సిపల్, డిపిఓ తదితర అన్ని ప్రభుత్వ శాఖల్లో స్వీయ గణన ను ఈనెల 30లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే మే ఒకటి నుంచి 30 దాకా ఎనిమరేటర్లు ఇళ్ల వద్దకు వచ్చి గృహ గణన చేయనున్నారని తెలిపారు.పీఎం సూర్య ఘర్, పి యం ఏ వై అర్బన్ ఇళ్ల పనులు వేగవంతం చేయాలన్నారు.ఉపాధి హామీ కూలీలను పెంచాలని జలధార ప్రాజెక్టు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టాలని క్షేత్రస్థాయిలో చెరువులు, కాలువల మరమ్మత్తులు తదితర గుర్తించిన పనుల మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అలాగే న్యూటేషన్ కు సంబంధించి పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ లువెంటనేపరిష్కరించాలన్నారు. డి ఆర్ డి ఏ మెప్మా పరిధిలో ఆయా పథకాల ద్వారా రుణాల రికవరీ కి సంబంధించి ప్రతివారం కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని క్షేత్రస్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో రాయదుర్గం ప్రాంతంలోనిగార్మెంట్ పరిశ్రమ అభివృద్ధికి మరియు గార్మెంట్ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, డిఆర్ఓ మాలోల,డ్వామా పిడి సలీం భాష, డి ఆర్ డి ఎ పి డి శైలజ, ఏపీ ఎంఐపి పిడి రఘునాథ్ రెడ్డి, సిపిఓ అశోక్, పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, చేనేత శాఖ అధికారి బసవరాజు, ఏడి వరప్రసాద్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి విజయకుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి శశికళ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పునాది దశనుంచి అభ్యసన పటిష్టంగా ఉండాలనే జ్ఞనజ్యోతి శిక్షణా కార్యక్రమం







**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :**

అనంతపురం ౹ాఖఖ రోడ్ లో కల వివేకానంద జూనియర్ కళాశాల లో 27.04.26 సోమవారం నుంచీ జ్ఞన జ్యోతి శిక్షణ కార్యక్రమం మొదలైనది.

ప్రీ ప్రైమరీ స్థాయిలోనే అభ్యసన పటిష్టం చేయడానికి మండల స్థాయిలో రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరిస్తున్న ప్రభుత్వ పాఠశాలల టీచర్లు మరియూ అంగన్వాడీ సూపర్వైజర్ లకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన కీ రిసోర్స్ పర్సన్స్ 6 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు

### ఈ శిక్షణ ప్రారంభోత్సం కార్యక్రమానికి

ఐఔ జఔ జూాణ శశికళ గారు పాల్గొని ఈ శిక్షణ కార్యక్రమం ప్రాధాన్యతను తెలియచేశారు. ప్రతిఒక్కరు ఈ శిక్షణ లో శ్రద్ధగా విని తర్వాత మండల స్థాయిలో జరిగే శిక్షణ లో అన్ని అంశాలు క్షుణ్ణంగా వివరించాలని తెలియచేశారు. అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష౼ాామీా శ్రీ పి వేణుగోపాల్ మాట్లాడుతూ పిల్లల అభ్యాసనకు ప్రీ ప్రైమరీ దశ చాల ముఖ్యమైనదని ఆ దశలో వారు నేర్చుకునే విధానం బాగా ఉంటే భవిష్యత్తులో వారి యొక్క అభ్యసన పటిష్టంగా ఉంటుంది. కావున మండల స్థాయిలో అంగన్వాడీ టీచర్ల కు ఈ శిక్షణా ద్వారా పటిష్ఠమైన బోధనా విధానాలను అందించడానికి ఉపయోగ పడుతుంది అని తెలిపారు అలాగే సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష౼ాామీా శ్రీ కోనంకి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఐ౼ా లు అందరూ శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకొని అంతిమ లబ్ధిదారులోన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా చూడాలని కోరారు ఈ శిక్షణ కార్యక్రమం లో KPR \T DRP లు పాల్గొన్నారు

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..

## - : పెట్రోల్ బంకులలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది 24ఇ7 అందుబాటులో ఉండాలి..

## - : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

## - : నగరంలోని విజయనగర్ కాలనీలో ఉన్న హెచ్.పి, శారద నగర్ లో ఉన్న భారత్ పెట్రోలియం బంక్ ను, పంగల్ రోడ్ లో ఉన్న పెట్రోల్ బంకును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..





**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :-** పెట్రోల్, డీజిల్ ను బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని విజయనగర్ కాలనీలో ఉన్న హెచ్.పి (శ్రీ లక్ష్మీ వెంకట సాయి ఆటోమొబైల్స్) పెట్రోల్ బంక్ ని, శారద నగర్ లో ఉన్న భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ ను, పంగల్ రోడ్ లో ఉన్న పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.- ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఉన్న హెచ్.పి బంకులో వివరాలు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా అంటూ విఆర్ఓ, బంక్ యాజమాన్యంతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఇండెంట్ పెట్టారా.. ఏదైనా సమస్య ఉందా.. ఈరోజు ఇండెంట్ పెడితే హెచ్.పి.సి.ఎల్ నుంచి పెట్రోల్, డీజిల్ రావడానికి ఎంత సమయం పడుతుంది.. ఎంత అమ్మారు.. వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తొందరగా సప్లై వచ్చేలా చూస్తాం.. ఇండెంట్ మీరు పెట్టాలి.. అమౌంట్ త్వరగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ బంకు యజమానులకు సూచించారు. ఎటువంటి బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చూడాలని, బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాలకు పెట్రోల్ డీజిల్ వేసేలా ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.- అనంతరం నగరంలోని శారద నగర్ లో ఉన్న భారత్ పెట్రోలియం బంక్ ను తనిఖీ చేసి వినియోగదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎక్కువ మొత్తంలో క్యాన్ లలో, డ్రమ్ లలో తీసుకున్న వారు ఉన్నారా అని ఆరా తీసి.. అక్కడ విధులలో ఉన్న విలేజ్ రెవెన్యూ అధికారిని అడిగి రిజిస్టర్ లో నమోదు చేశారా అని జిల్లా కలెక్టర్ ఆరా తీయగా.. అలాంటిది ఏమి లేదని తెలిపారు. రెవెన్యూ పోలీస్ సిబ్బంది 24ఇ7 అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇండెంట్ పెట్టిన తర్వాత కంపెనీ నుండి ఆయిల్ నేడు వచ్చిందని డీలర్ ప్రతినిధులు తెలిపారు. కలెక్టర్ బంక్ నందు పెట్రోలు పోయించుకుంటున్న వారితో మాట్లాడగా పెట్రోలు మరియు డీజిల్ దొరకదేమో అని పలువురు ఎక్కువ మొత్తంలో ఫుల్ ట్యాంక్ పెట్టుకుంటున్నామని తెలుపగా... కలెక్టర్ సూచిస్తూ ఇలా ప్యానిక్ కొనుగోలు వలన కృత్రిమంగా ఇలాంటి కొరత ఏర్పడుతుందని, స్టాక్ కొరత లేదని సాధారణ కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తదనంతరం పంగల్ రోడ్ లో ఉన్న పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, ఇంచార్జి తహసీల్దార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ ద్వారా అందిన ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్





**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :**

పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ డిఆర్వో విజయసారధి,ఎస్డిసి శ్రీకర్, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 263 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

# పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి..

## - : ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదు..

## - : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్









అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :

- అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు.- జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, డిపిఓ మరియు జడ్పి సీఈఓ నాగరాజునాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 399 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. అందులో రెవెన్యూ క్లినిక్ లో 216 అర్జీలను, 183 అర్జీలను ఇతర శాఖలకు సంబంధించి స్వీకరించడం జరిగింది. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. గడువులోపు అర్జీలను పరిష్కరించడం ఎంతో ముఖ్యమైనదన్నారు. ప్రతిరోజు అర్జీలపై అయా శాఖల జిల్లా అధికారులు మానిటర్ చేయాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా గడువుతీరిన అర్జీలను పరిష్కరించడం చేయాలన్నారు. ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీల పరిష్కారం చేయాలని ఆదేశించారు.- ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిటిసి వీర్రాజు, డిఆర్డిఏ పిడి శైలజ, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిసిఓ అరుణకుమారి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ని కలిసిన నూతన అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్..

## - : ప్రభుత్వ ఆదేశాలతో నూతన అసిస్టెంట్ కలెక్టర్ కి దాదాపు ఏడాది పాటు కొనసాగనున్న శిక్షణ..



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :

- అనంతపురం జిల్లాకి నూతన అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ సోమవారం విచ్చేశారు. అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ని నూతన అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ప్రభుత్వ ఆదేశాలతో దాదాపు ఏడాది పాటు ఆయన జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా వివిధ శాఖల పనితీరు గురించి శిక్షణ తీసుకుంటారు.- నూతన అసిస్టెంట్ కలెక్టర్ వివరాలు..- స్వస్థలం : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకి చెందినవారు..- విద్యాభ్యాసం : బిటెక్, ఐఐటి (బనారస్ హిందూ యూనివర్సిటీ), వారణాసి.- 2025 ఐ.ఏ.ఎస్ బ్యాచ్. - ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఐ.ఏ.ఎస్. అధికారుల శిక్షణ సంస్థ) నుంచి ఫేస్1 శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాకు విచ్చేశారు.

# ఘనంగా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 27 :

అమరావతి కేంద్రంగా పాలించి ప్రజలకు సుపరిపాలన అందించిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అలాగే భావితరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉత్సవంగా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ఉత్సవంగా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాలలోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. గొప్ప పరిపాలన అధ్యక్షుడైన రాజా వెంకటాద్రి నాయుడు సమాజానికి చేసిన మంచి పనులు ప్రస్తుత యువతతో పాటు భావితరాలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెంకటాద్రి నాయుడు తన చివరి దశలో తీర్థయాత్రలు చేసేందుకు పరివారంతో బయలుదేరి భారతదేశంలోని ఎన్నో తీర్థాలను క్షేత్రాలను దర్శించి వెళ్లిన చోట్ల అన్నదాన సత్రాలు స్థాపించారని కృష్ణ డెల్టా ప్రాంతాలలో 108 దేవాలయాలు నిర్మించాలని ఇందులో అమరావతి చేబ్రోలు పొన్నూరు మంగళగిరి ప్రాంతాలు ప్రసిద్ధి చెందాయ న్నారు . ధరణికోట అమరావతిలో 1928లో స్థాపించిన కళాశాలకు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళాశాల గా పేరు పెట్టారని, 2021లో నవలా రచయిత సత్రా ప్రవీణ్ రెడ్డి రాసిన చారిత్రాత్మక ఉద్యమ నవల పుత్తికి రాజా వాసిరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం అందించడం జరిగిందని 1817 ఆగస్టు 17న రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు మరణించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ , డిఆర్ఓ మాలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్, డిఐపిఆర్ఓ బాల కొండయ్య ఆన్ సెట్ మేనేజర్ శ్రీనివాసులు ,సూపర్డెంట్ అన్వర్, వివిధ శాఖ అధికారు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710